క్లుప్తంగా

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



దుకాణాల యజమానులతో మాట్లాడుతున్న తహసీల్దార్ చిరంజీవి, ఎస్‌ఐ రమేష్

చింతూరు: నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చింతూరు తహసీల్దార్ చిరంజీవి, ఎస్‌ఐ రమేష్ హెచ్చరించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దుకాణాల యజమానులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాణ్యత కలిగిన సరకులను విక్రయించాలని, అన్ని దుకాణాల్లో ధరలు ఒకేలా ఉండాలని వారు ఆదేశించారు. రేట్ల పట్టికలను ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలని, దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు అమర్చాలని వారు సూచించారు. చికెన్ దుకాణాల యజమానులు మృతిచెందిన కోళ్లను విక్రయిస్తున్నారంటూ తమకు ఫిర్యాదులు వస్తున్నాయని, ఎవరైనా అలా ప్రవర్తిస్తే వినియోగదారుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

బాలచంద్రుడు మాస్టర్ సేవలు ఎనలేనివి



బాలచంద్రుడు మాస్టర్‌ను సన్మానిస్తున్న ఎంఈవో కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు

ముంచంగిపుట్టు: బాలచంద్రుడు మాస్టర్ సేవలు ఎనలేవనివని ఎంఈవో కోడా కృష్ణమూర్తి అన్నారు. బుంగాపుట్టు పంచాయతీ చీపురుగొంది ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన బాలచంద్రుడును శనివారం మండల కేంద్రం ముంచంగిపుట్టులో ఘనంగా సన్మానించారు. దుశ్శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బాలచంద్రుడు అకింతభావంతో పని చేస్తూ,ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారన్నారు. గిరిజన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గోవిందరావు,ఏపీ రాష్ట్ర ఫెడరేషన్ ఉపాధ్యాయ ప్రతినిధి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



సీఐ వినోద్‌బాబు

చింతపల్లి: మండల కేంద్రం చింతపల్లిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు సీఐ వినోద్ బాబు తెలిపారు.ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పాత బస్టాండ్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. వారపు సంత రోజున రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేస్తున్న షాపుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. కొంత మంది ఆకతాయిలు రోడ్లపై వేగంగా బైక్ నడుపుతూ వచ్చేపోయే వారికి ఇబ్బందులు కలిగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

ఇంకుడు గుంతలో పడిన ఆవు, దూడ



ఇంకుడుగుంతలో పడిన ఆవుదూడలను బయటకు తీస్తున్న స్థానికుడు

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో లోతుగా తవ్వి వదిలిపెట్టిన ఇంకుడు గుంతలో ఆవు దూడ పడిపోయాయి. గమనించిన గ్రామస్తులు వాటిని బయటకు తీసి కాపాడారు. అద్దేపల్లి ఏసుబాబుకు చెందిన ఆవు దూడ మేతకు వెళుతూ గోతిలో పడ్డాయి. ఈ గ్రామంలో ప్రతి ఇంటికి నెల రోజుల కిందట ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతలు మంజూరయ్యాయి. బిల్లులు మంజూరు కాకపోవడంతో గ్రామస్తులు తవ్విన గోతులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఎటువంటి రక్షణ లేని ఆ గోతులు ప్రమాదకరంగా మారాయని, ఎప్పుడు ఏం జరుగుతోందోనని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ ఇంకుడు గుంతలను పూర్తి స్థాయిలో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



చింతపల్లిలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ అనూషదేవి, జెట్పీటీసీ బాలయ్య పడాల్



ముంచంగిపుట్టులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ



జి.మాడుగులలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ విజయకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉక్కుర్బలో రగ్గులు అందుకున్న వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు



జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటంతో తయారు చేసిన కేక్

జన హృదయ నేత... సంక్షేమ ప్రదాత

సంక్షేమ ప్రదాత, పేదల పాలిట పెన్నిధి, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని జిల్లాలో వాడవాడలా పండగలా జరుపుకొన్నారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. ఆత్మీయ నేత నూరేళ్లు చల్లగా వర్థిల్లాలని ఆకాంక్షిస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. కేక్ కట్ చేసి, అందరికీ పంచారు.

పండగలా జననేత జన్మదినోత్సవం | వాడవాడలా సేవా కార్యక్రమాలు | ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అడ్డతీగలలో కేక్ కట్‌చేసి, పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు



సీలేరు మార్కెట్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఇందుకూరుపేట పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మురళీ తదితరులు



గంగవరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి సర్పంచ్‌లు లక్ష్మి, మరిడమ్మ



గుజ్జుమానుపాకలలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీటీసీలు



చింతూరులో జన్మదిన వేడుక నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



వీఆర్‌పురంలో జన్మదిన వేడుక నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



జీకే వీధిలో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముంచంగిపుట్టు: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల నేతలు బర్త్‌డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జై జగన్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షకార్యదర్శులు రమేష్,బాబురావు,వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జగబంధు,ఎంపీటీసీ సుబ్బలక్ష్మి,మండల నేతలు జయదేవ్, రాంప్రసాద్, తిరుపతిరావు,అప్పారావు,సన్యాసిరావు,దాసు, పులిరాజు, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

హుకుంపేట: మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హుకుంపేటలో పార్టీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పంచిపెట్టారు.అనంతరం ఉక్కుర్బ భీమలింగేశ్వర స్వామి ఆలయం వద్ద రగ్గులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ అంగన్‌వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు గంజాయి సుశీల, సర్పంచ్ సమిడా వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ భీమలింగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ బత్తిరి రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను చింతపల్లిలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెట్పీటీసీ పోతురాజు బాలయ్య పడాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు ప్రజారంజక పాలన అందించడంతో పాటు తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సాంస్కృతిక విభాగం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొర్రా రఘునాథ్,చిందాడ అప్పారావులను ఘనంగా సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి,మండల సర్పంచుల పోరం అధ్యక్షులు దురియా పుష్పలత, ఎంపీటీసీలు దారలక్ష్మి, జయలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు పలు పంచాయతీల సర్పంచులు, ఎంపిటీసీలతో పాటు కోఆప్షన్ సభ్యుడు షేక్‌నాజర్‌వల్లి పాల్గొన్నారు.

జి.మాడుగుల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, మాజీ ఎంపీపీ ఎం.వెంకటగంగారావు,నాయకులు కేక్‌ను కట్ చేశారు.పార్టీ మండల అధ్యక్షుడు మత్స్య కొండనాయుడు,మాజీ సర్పంచ్ సీతారామనాయుడు, నాయకులు చిట్టిబాబు,రామకృష్ణ,లక్ష్మణ్,చంద్రయ్య, వెంకటరమణ,వేణు, వలసయ్య పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని కొండగోకిరి పంచాయతీ గుజ్జుమానుపాకలలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, మండల ఉపాధ్యక్షుడు అప్పన వెంకటరమణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రంలో ప్రజలు సుఖంగా ఉన్నారన్నారు.కూటమి అధికారంలోకి వచ్చాక పాలన గాడి తప్పిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గాడి నాగమణి, చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ జె.రాజులమ్మ, సచివాలయాల కన్వీనర్ బండి సుధాకర్,డౌనూరు ఎంపీటీసీ బి.అప్పారావు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ పాట్టిక పోతురాజు, నేతలు కోడా రాజుబాబు,వేముల రమణ, కె.వనంబాబు, సడ్డా సావిత్రి, రామ్మూర్తి,రామరాజ్యం తదితరులు పాల్గొన్నారు

గూడెంకొత్తవీధి: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గూడెంకొత్తవీధిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎంపీపీ బోయినకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ వైఎస్ఎంపీపీ దేముడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సీలేరు: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక మార్కెట్‌లో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సాంబమూర్తి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమించారని, వచ్చే ఎన్నికల్లో వై.ఎస్.జగన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయుకులు గణేష్, వానపల్లి అప్పారావు,సత్తిబాబు, వెంకటరావు పాల్గొన్నారు.

చింతూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను చింతూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మామిళ్లగూడెంలో సర్పంచ్ ముచ్చిక నాగార్జున ఆధ్వర్యంలో స్థానిక చర్చివద్ద ఈ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, సర్పంచ్‌లు కారం కన్నారావు, అగరం సుబ్బలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ, ఖాదర్‌షరీఫ్, సీతారామయ్య, జిక్రియా, మహేష్, రాంబాబు, రాంప్రసాద్, ఘనీ పాల్గొన్నారు.

వీఆర్‌పురంలో..

వీఆర్‌పురంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్యాల భవానీ, బొడ్డు సత్యనారాయణ, ముత్యాల గౌతమ్, శ్రీధర్, సోడె కృష్ణ, రాజారావు, కాంతారావు, లక్ష్మణ్, చిరంజీవి, బాలాజీ పాల్గొన్నారు.

మోతుగూడెం/దేవీపట్నం: మోతుగూడెం పంచాయతీ పొల్లూరులో సర్పంచ్ ఆకేటి సీత కేక్ కట్ చేశారు. పాఠశాల విద్యార్థులకు కేక్, బిస్కెట్‌లు, చాక్లెట్‌లు పంచిపెట్టారు. వార్డు సభ్యులు పల్లాల మాదిరెడ్డి, పార్టీ నాయకులు మడ్డు శివరామకృష్ణ, మంచినిశెట్టి కృష్ణ, పేపకాయల శ్రీను, వేగిరాజా , రెడ్డి త్రిమూర్తులు, దుర్గ సుందరి, నూకరత్నం, స్వాతి పాల్గొన్నారు.

దేవీ పట్నం మండలం ఇందుకూరుపేటలో వైఎస్సార్ పార్క్‌వద్ద కేక్‌కట్ చేసి, సంబరాలు జరుపుకొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఎంపీపీ కుంజం మురళీ, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, కందుల బాబ్జి, దేవర కన్నయ్య, బండారుపెద్ద, కట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

గంగవరం : మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ సీహెచ్.రఘునాథ్ ఆధ్వర్యంలో గంగవరంలో ఘనంగా నిర్వహించారు. పాత గంగవరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు కె.గంగాదేవి, కె.రామతులసి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు లక్ష్మి, మరిడమ్మ, తదితరులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు నేషం మరిడమ్మ, కె.లక్ష్మి, పాయం రాజమ్మ, వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి దిండిబాబి, మండల నాయకులు బాబ్జి, అడ్డపల్లిబాబి, సతీష్, జగదీష్ ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. వైస్ఎంపీపీ రామతులసి, సర్పంచ్‌లు మరి డమ్మ, లక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జువెంకటేశ్వరరావు తదితరులు పిడతమామిడి పీహెచ్‌సీలో రోగులకు పాలు, రొట్టెలను పంపిణీ చేశారు.

అడ్డతీగల: మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అడ్డతీగలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు,ఎంపీపీ బొడ్డపాటి రాఘవ పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజవొమ్మంగి: స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి, సందడి చేశారు. తొలుత దివంగత సీఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, సత్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, నాయకులు కుశరాజు, బొడ్డు వెంకటరమణ, మంతెన మునలయ్య, పరంజ్యోతి, దుర్గప్రసాద్, వీరబాబు, శాంతకుమారి, సురేష్, సత్తిబాబు, లక్ష్మి, రాణిమహేశ్వరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: పురుషోత్తపట్టణం,సీతాపురం గ్రామాల్లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. అంతకు ముందు వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందిగామ హైస్కూల్, భద్రాచలంలోని నన్నపనేని మోహన్ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు,పెన్సిళ్లు,జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో ఎంపీపీ కాక కామేశ్వరి,ఎంపీటీసీలు గొంగడి వెంకటరామిరెడ్డి, బూరం అంజలి,వెంకటరమణ, సర్పంచ్ ఆదినారాయణ,పార్టీ మండల కన్వీనర్ తానికొండ వాసు, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటరామారావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రిప్రగడ నర్సింహారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి గోను ప్రశాంత్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి లక్ష్మణరావు,జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి,కొవ్వూరి రాంబాబు, శశికుమార్, రంబాల నాగేశ్వరరావు, శివబాబు,కృష్ణబాబు,చిననాగయ్య, చిన్ని, అప్పలరెడ్డి, వీరారెడ్డి,జయచంద్రా రెడ్డి,కన్నా పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మారేడుమిల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. వృద్ధులు, గర్భిణులకు వార్డు మెంబర్ నల్లమిల్లి సుబ్బారెడ్డి రగ్గులు పంపిణీ చేశారు. ఎంపీపీ సార్ల లలితకుమారి, వైస్ఎంపీపీ లక్కొండ రవికుమార్, కోఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, బలుసుమిల్లి చంటి, మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్‌ప్రసాద్, సార్ల లింగారెడ్డి, యువత తదితరులు పాల్గొన్నారు.



పురుషోత్తపట్టణంలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ కామేశ్వరి,నేతలు



రాజవొమ్మంగిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొల్లూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మారేడుమిల్లిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి


78 మందికి కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు



కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సల్లో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలోని కిలగాడ పీహెచ్‌సీలో శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు 78 మందికి కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. శస్త్ర చికిత్సల వల్ల కలిగే ప్రయోజనాలను వైద్యులు,వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించడంతో స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో ముందుకు వచ్చి శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు.శస్త్ర చికిత్సలు చేయించుకున్న 78 మందికి రూ.1,100 చొప్పున వ్యక్తిగత ఖాతాల్లో జమఅవుతుందని వైద్యులు తెలిపారు. వైద్యులు లక్ష్మీకాంత్, శివప్రసాద్, ఈశ్వర్ సందీప్, నిఖిల్, శిరీష, ప్రతాప్, శేఖర్ చైతన్య, బాబ్జి,ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం,హెల్త్ సూపర్‌వైజర్లు వేదవతి, కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు,ఎంహెచ్‌ఏలు, ఆశాలు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

ధ్యానం, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న గిరిబాబు (కుడివైపు)

కొయ్యూరు: ధ్యానం, యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుధ తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయులు జేవీ గిరిబాబు ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో మొదటి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధ మాట్లాడుతూ మొదటి ధ్యాన్య దినోత్సవం ఇక్కడ జరగడం ఆనందంగా ఉందన్నారు.జువాలజీ అధ్యాపకులు కృష్ణ, యోగా టీచర్ గిరిబాబు మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించేందుకు యోగా చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు డాక్టర్ హర్షితసాయి,కళాశాల అధ్యాపకులు మహాలక్ష్మి,మంగమ్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దారు ప్రసాద్, డీటీ కుమారస్వామి

కొయ్యూరు: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ ప్రసాద్, డీటీ కుమారస్వామి తెలిపారు. రావణాపల్లి, నల్లగొండలలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వారు మాట్లాడారు. మొత్తం 186 అర్జీలను స్వీకరించినట్టు చెప్పారు.

తెరిపిచ్చిన వర్షం



ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

రాజవొమ్మంగి: మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం శనివారం తెరిపివ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వరి కోతలు, నూర్పుళ్లు జరుగుతున్న సమయంలో కురిసిన వర్షాలు అన్నదాలను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. కోసిన పంటను, నూర్చిన ధాన్యాన్ని రక్షించుకునేందుకు పరుగులు తీశారు. తడిసి పోకుండా వాటిని టార్పాలిన్లతో కప్పారు. శనివారం ఉదయం నుంచి ఎండ కాయడంతో ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో నిమగ్నమయ్యారు.

గోనె సంచుల కొరత : కొన్నిచోట్ల నూర్పుళ్లు పూర్తి కావడంతో రైతులు ధాన్యాన్ని రాశులుగా పోసి విక్రయించేందుకు ఎదురు చూస్తున్నారు.ఇందుకు అవసరమైన గోనె సంచులను సంబంధిత అధికారులు సకాలంలో సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు సరఫరా చేస్తున్న గోనె సంచులు చాలావరకు చిరిగిపోయి ఉన్నాయని రైతులు చెబుతున్నారు ధాన్యాన్ని అధికారులు వెంటనే కొనుగోలు చేయాలని, నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలని రైతులు కోరారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి



అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేస్తున్న గిరిజన సంఘం నేతలు

ముంచంగిపుట్టు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను గిరిజన సంఘం నేతలు ఖండించారు. అమిత్‌షా తీరును నిరసిస్తూ స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేశారు.అమిత్‌షాను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం నేతలు ఎం.ఎం. శ్రీను,నర్సింగరావు,గాసి రాందొరలు మాట్లాడుతూ అమిత్‌షా హోంమంత్రిగా ఉండే అర్హత కోల్పోయారని, వెంటనే పదవికి రాజీనామా చేయాలని, అంబేడ్కర్‌గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్,గిరిజన మహిళ సంఘం అధ్యక్షురాలు ఈశ్వరి,గిరిజన సంఘం నేతలు భీమరాజు,శంకరరావు పాల్గొన్నారు.